


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
26-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 176

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# మూసీ.. మూసలం

## లక్షన్నర ఇండ్లకు సర్కారు ఎసరు!

### నదికి ఇరువైపులా కిలోమీటరు దూరం భూసేకరణ

- హిమాయత్‌సాగర్ భూసర్వేతో బయటపడిన గుట్టు
- తొలుత 3,200 ఎకరాలే సేకరిస్తామన్న ప్రభుత్వం
- 10 వేల నిర్మాణాలే ప్రభావితమవుతాయని గెజిట్
- కానీ 24 వేల ఎకరాలు లాక్కొనేందుకు సర్కార్ స్కెచ్

మూసీ సుందరీకరణ పేరిట లక్షన్నరకు పైగా ఇండ్లను నేలమట్టం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసింది. హిమాయత్ సాగర్ నుంచి మొదలయ్యే మూసీ నదికి దాదాపు 900 మీటర్ల దూరంలో ఉన్న భూములను సర్వేకు గుర్తించింది. ఏకంగా 24 వేల ఎకరాలను లాక్కొనేందుకు వేసింది. హిమాయత్ సాగర్ నుంచి గౌరెల్లి వరకు మూసీ వెంట ఇరువైపులా కిలోమీటర్ వెడల్పుతో భూసేకరణ చేస్తే నగరంలో నేలమట్టమయ్యే నిర్మాణాల సంఖ్య లక్షన్నర దాటిపోతుందని తేటతెల్లమవుతున్నది.



(ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో)

ఇదే విషయాన్ని రెవెన్యూ అధికారులు కూడా స్పష్టం చేస్తూ కిస్మత్‌పురా గ్రామ పరిధిలోని పలు సర్వే నంబర్లను నోటిపై చేశారు. సర్వే నంబర్ 115 నుంచి 126 వరకు మూసీ మధ్య స్థానం నుంచి దాదాపు కిలోమీటరు దూరంలో ఆ భూములున్నాయి. ఇదే తీరుగా నది వెంబడి భూసేకరణ చేస్తే లక్షలాది కుటుంబాలను సర్కార్ మూసీ నదిలో కలిపేయనున్నదనీ స్పష్టమవుతున్నది.

**హైదరాబాదీల జీవితాలు ఆగం**

లక్షన్నర కోట్లతో చేపట్టే మూసీ సుందరీకరణ కోసం లక్షన్నరకు పైగా కుటుంబాలను బలిపీఠం ఎక్కించేందుకు ప్రభుత్వంవ కసరత్తు చేస్తున్నది. మూసీ పేరిట మసిపూసి మారేడుకాయ చేస్తున్నదనే

2లో



# ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం

పరీక్షా కేంద్రానికి అనుమతించని అధికారులు

కన్నీరు పెట్టుకున్న విద్యార్థిని శరణ్య

2లో

# ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు నిజమే

అయినా తానెలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఆవేదన



**న్యూయార్క్, ప్రభాత సూర్య :** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ మరోసారి వార్తల్లో నిలిచారు. అమెరికా కోర్టు ఇటీవల విడుదల చేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ పత్రాల్లో బిల్ గేట్స్ పేరు ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.



# ఉగ్రవాదం పెనుముప్పు!

- దానిపై పోరులో రాజీ లేదు: మోదీ
- భారత్, ఇజ్రాయెల్‌ది ఒకే వైఖరి
- ఆ దేశానికి దన్నుగా నిలుస్తాం
- గాజా శాంతి చర్చలకు మద్దతు
- ఇజ్రాయెల్ పార్లమెంటు కెనెసెట్‌లో ప్రధాని ప్రసంగం

జెరూసలెం: ఉగ్రవాదం ఏ మూలన, ఏ రూపంలో ఉన్నా ప్రపంచమంతటికీ అది పెను ముప్పేనని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "ఉగ్రవాదంపై పోరులో రాజీ పడే ప్రసక్తే లేదు. దాన్ని అన్ని రూపాల్లోనూ సమూలంగా అంతం చేయడమే భారత లక్ష్యం. ఈ విషయంలో భారత్, ఇజ్రాయెల్‌లది ఒకే వైఖరి" అని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ఆయన బుధవారం ఆ దేశ పార్లమెంటు కెనెసెట్‌లో ప్రసంగించారు.

2లో

# పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు

## 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఫైర్
- ఈ వ్యవహారం ఎంత దూరం వెళ్లినా చట్టం తన పని తాను చేస్తుంది
- ఎలా డీల్ చేయాలో నాకు బాగా తెలుసు..
- ఇప్పటికే ఆదేశాలిచ్చా.. సుమోటోగా తీసుకుంటున్నా
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరిక
- నేడు సుమోటోగా విచారణ!
- వెబ్‌సైట్ నుంచి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకం తొలగింపు

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం



2లో

# రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు

కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై డిజిపికి బిజెపి ఫిర్యాదు

# వెలిగొండ పూర్తి కాకుండానే జగన్ రిబ్బన్ కట్

- పనులు పూర్తయ్యాయని దొంగమాటలతో మోసం
- వెలిగొండ పూర్తి చేసి రైతుల కష్టాలు తీరుస్తా
- పనిచేసే ప్రభుత్వాని అండగా ఉండాలి
- ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేశా
- వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన చంద్రబాబు

**మార్కాపురం, ప్రభాత సూర్య :** జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా

# ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలి

కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు

బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి

అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష

2లో

# కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

పసిపాప కుటుంబానికి కెటిఆర్ పరామర్శ

**నాగర్‌కర్నూల్, ప్రభాత సూర్య :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు.



# పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

ఈ విషయమై ప్రపంచ టెక్ దిగ్గజం గేట్స్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో తనకున్న సంబంధాలపై స్పందించిన ఆయన.. తాజాగా ఆ రహస్య ఫైళ్ల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. కానీ తాను ఏనాడూ చట్టవిరుద్ధ పనులు చేయలేదని పేర్కొన్నారు. లైంగిక నేరగాడు ఎప్‌స్టీన్‌తో గతంలో తనకున్న సంబంధాలపై స్పందిస్తూ గేట్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన దాతృత్వ సంస్థ 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్' ఉద్యోగులతో నిర్వహించిన ఒక ప్రత్యేక భేటీ సందర్భంగా.. ఈ అంశంపై బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు అని ఆయన అంగీకరించారు. అలాగే రష్యన్ అమ్మాయిలతో సంబంధాలున్నాయంటూ తనపై వస్తోన్న ఆరోపణలపైనా గేట్స్ స్పష్టతనిచ్చారు. ఈ సమావేశంలో గేట్స్ తన తప్పును ఒప్పుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారని వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఎప్‌స్టీన్‌తో తన సంబంధాలపై గేట్స్ ప్రస్తావిస్తూ.. 2011-14 మధ్య కాలంలో ఎప్‌స్టీన్‌ను పలుమార్లు కలిసినట్టు అంగీకరించారు. అయితే.. ఆ సమయంలో అతడికున్న క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ గురించి అంత లోతుగా తనకు తెలియదన్నారు. తన మాజీ భార్య మెలిండా గేట్స్ మొదటి నుంచీ ఎప్‌స్టీన్ విషయంలో తనను హెచ్చరించిందని.. ఆ విషయంలో మెలిండాకు క్రెడిట్ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు గేట్స్. ప్రస్తుతం జరుగుతున్న చర్చలను బట్టిచూస్తే.. నాడు తాను చేసిన పొరపాటు నేడు వందల రెట్లు పెద్దదిగా కనిపిస్తోందని ఆయన ఆవేదన చెందారు. 'ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం నాడు నేను చేసిన అతిపెద్ద తప్పు. గేట్స్ ఫౌండేషన్ కార్య నిర్వాహకులను అతడి సమావేశాలకు తీసుకురావడమూ తప్పే. నా పొరపాటు వల్ల ఈ వివాదంలో ఇరుక్కున్న ప్రతి ఒక్కరికీ నేను క్షమాపణలు చెబుతున్నాను.

# మూసీ.. ముసలం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలకు బలం చేకూర్చేలా హైదరాబాదీల జీవితాలను ఆగం చేసేందుకు ప్రభుత్వం సోమవారం అడుగులు వేసింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కోసం కేవలం 3,200 ఎకరాలే సేకరిస్తామని, 10 వేల నిర్మాణాలే ప్రభావితమవుతాయని డిసెంబర్‌లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. నిజానికి ఈ సంఖ్య ఏకంగా లక్షన్నరకు పైనే ఉంటుందని స్పష్టమవుతున్నది. నిరుడు ప్రజాసంఘాలతో నిర్వహించిన సమావేశంలో మూసీ సుందరీకరణ ప్రజంటేషన్‌లోనే నదికి ఇరువైపులా కిలోమీటరు చొప్పున 110 చదరపు కిలోమీటర్ల పరిధిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో గ్రోత్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వివరించింది. కానీ ఇదే విషయాన్ని అప్పటి నుంచి గోప్యంగా ఉంచిన ప్రభుత్వం తాజాగా గండిపేట మండలం కిస్మత్‌పురా గ్రామ పరిధిలో భూ సర్వే కోసం గుర్తించిన సర్వే నంబర్లతో విషయం బయటపడింది. రివర్ బెడ్, బఫర్ జోన్ వరకు ప్రత్యామ్నాయాలు చూపి, అక్కడి నుంచి కిలోమీటరు వెడల్పు పరిధిలో ఉండే భూములను కూడా మూసీ కోసం వినియోగించుకోవాలని చూస్తున్నది.

**గౌరెల్లి వరకు ఇదే తీరు!**

మూసీ సుందరీకరణ ప్రాజెక్టును జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు విస్తరించాలని సర్కార్ భావిస్తున్నది. తొలి దశలో గాంధీ సరోవర్ ప్రాజెక్టును తెరమీదికి తెచ్చింది. ఈ క్రమంలో గెజిట్ నోటిఫికేషన్‌లో 28 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు చేపడుతామని తెలిపింది. తాజా సర్వే మాత్రం కిలోమీటరు వెడల్పుతో ఉండటంతో, గౌరెల్లి వరకు ఇదే తీరుగా భూముల సేకరణ జరుగుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే తీరుగా హిమాయత్ సాగర్ కింద నుంచి బాపూఘాట్ వరకు విస్తరించి ఉన్న కిస్మత్‌పుర, భరత్ నగర్ కాలనీ, బాబమ్మ కాలనీ, పీఅండ్‌టీ కాలనీ, సికిందర్‌గూడ, నదికి మరోవైపు ఉన్న



అగ్రికల్చర్ యూనివర్సిటీ, న్యూ గ్రీన్ సిటీ, భగవత్ గూడ, జనచైతన్య కాలనీ, గోల్డెన్ హైట్స్ కాలనీ, వెంకటసాయి కాలనీ, నలంద నగర్ వరకు ప్రభావితం కానున్నది. గండిపేట కింద కూడా ఇదే తీరుగా భూసేకరణ చేస్తే నార్సింగి నుంచి మొదలుకొని, తారామతి బారాదరి, రాందేవ్ గూడ, మక్కీ దర్వాజా, మధు పార్క్ రిడ్జ్, సలేహ్ నగర్, హసీం నగర్, బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు ఉన్న కాలనీలు, బస్తీలన్నింటినీ ప్రభుత్వం మూసీలో కలిపేయనున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ భూములను సేకరించి అభివృద్ధి పేరిట రియల్ ఎస్టేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ఈ నదికి కిలోమీటరు దూరంలో ఉన్న భూముల్లో గ్రోత్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించిందనే ఆరోపణలున్నాయి.

## నగరవాసుల్లో 'కిలోమీటరు' గుబులు

తాజా మూసీ కోసం 'కిలోమీటరు వెడల్పు సర్వే' నగరవాసుల్లో గుబులు పుట్టిస్తున్నది. ఇప్పటికే బాపూఘాట్ వద్ద భూసేకరణ చేసేందుకు మధు పార్క్ రిడ్జ్ నిర్మాణ సముదాయానికి నోటీసులు జారీ చేయడంతో ప్రజలు బెంబూలెత్తిపోతున్నారు. గౌరెల్లి వరకు కిలోమీటరు వెడల్పుతో మూసీ వెంట భూములను సేకరిస్తే లక్షలాది కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి రానున్నది. తాజా సర్వేతో ఇక తమ ఆస్తులకు రక్షణ లేదనీ, పట్టా భూముల్లో కట్టుకున్న ఇం డ్లకు సర్కార్‌తో ముప్పు పొంచి ఉన్నదని ప్రభావిత ప్రాంతాలవారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ లెక్కన మూసీకి కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రాంతాలన్నీ కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉన్నది. మూసీ సుందరీకరణ పేరిట వేలాది ఎకరాల భూములను చెరబట్టేందుకు సర్కార్ రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తున్నది. ఇప్పటికే పరీవాహక ప్రాంతాల్లో పలుచోట్ల సర్వేలు, నోటిఫికేషన్లతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హిమాయత్ సాగర్, కిస్మత్‌పురా ప్రాంతాల్లో అధికారులు సర్వే చేశారు. రెవెన్యూ అధికారులు సర్వే కోసం వచ్చారని తెలుసుకున్న భూముల యజమానులు అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన 40 మంది రైతులకు కిస్మత్‌పురా పరిధిలోని సర్వేనంబర్ 117లో 250 గజాల చొప్పున ప్లాట్లు పంపిణీ చేశారు.

ఔటర్ రింగ్ రోడ్డు 2008లో అందుబాటులోకి రాగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం కింద ప్లాట్లు ఇచ్చింది. ఇప్పుడు మూసీ సుందరీకరణలో భాగంగా అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్లాట్లను స్వాధీనం చేసుకునేందుకు సర్వే చేపట్టింది. ఈ సర్వేను అడ్డకునేందుకు ప్లాట్ల యజమానులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. 'అప్పుడు ప్రభుత్వమే ఇచ్చింది.. ఇప్పుడు అదే ప్రభుత్వం ప్లాట్లు తీసుకుంటున్నది.. ఇదెక్కడి తీరు?' అంటూ నిలదీశారు.

# కుమ్మెర ఘటనమానవత్వానికే మచ్చ

రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

# రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

హైదరాబాద్,ఫిబ్రవరి25 : తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు.

# ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

**రాజన్నసిరిసిల్ల, ప్రభాత సూర్య :** ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి-బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది.

# ఉగ్రవాదం పెనుముప్పు!

కెనెసెట్ సభ్యులంతా గౌరవ సూచకంగా లేచి నిలబడి మరీ మోదీని స్వాగతించారు. 'మోదీ', 'మోదీ' అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, "ఉగ్రవాదం సమాజాలనే అస్థిరపరుస్తుంది. అభివృద్ధికి విఘాతంగా మారుతుంది. విశ్వాసాన్ని రూపుమాపుతుంది. అలాంటి ఉన్మాద భూతంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు. దాన్ని రూపుమాపాలంటే ప్రపంచ స్థాయిలో పూర్తి సమన్వయంతో కూడిన ప్రయత్నాలు తప్పనిసరి" అని కుండబద్దలు కొట్టారు. పశ్చిమాసియాలో శాంతి సాధనకు ఉద్దేశించిన గాజా శాంతి చర్చలకు సంపూర్ణ మద్దతు పలికారు. చిరకాల మిత్ర దేశమైన ఇజ్రాయెల్‌కు భారత్ ఈ విషయంలో పూర్తిగా దన్నుగా నిలుస్తుందని ప్రకటించారు. గాజా శాంతి చర్చలు పశ్చిమాసియా అంతటా సుస్థిర, చిరకాల శాంతికి బాటలు పరుస్తాయని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. ఐరాస ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రయత్నాలు పాలస్తీనా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాయన్న నమ్మకం తనకుందన్నారు.

# ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం అని అన్నారు. తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశర చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బ్జడెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు.

# వెలిగొండ పూర్తి కాకుండానే జగన్ రిబ్బన్ కట్

(మొదటి పేజీ తరువాయి)

వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు

ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి.

# వీరాజు ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ బగ్గిల పోటీలు






**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి25:** మేకానికల్ బాజా సే ఇండియా 2026, 19వ జాతీయ స్థాయి ఇంజినీరింగ్ బగ్గిల పోటీకి శ్రీకారం చుట్టిన మెదక్ జిల్లా నర్సాపూర్ బివిఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల లో ఫిబ్రవరి 25, 2026: దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే 19వ ఎడిషన్ బాజా సే ఇండియా 2026, (బాజా సే ఇండియా 2026) –మెకానికల్ బాజా (ఏం బాజా) విభాగం ఆధ్వరంలో బీవి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్టీ). నర్సాపూర్లో ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్టీ యు హైదరాబాద్ వెస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ టి కిషన్ కుమార్ రెడ్డి, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం పాల్గొన్నారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి. మాట్లాడుతూ, “మా విద్యాసంస్థలో సాంకేతిక విద్యాభివృద్ధి మరియు వినూత్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాం. వరుసగా మూడో సంవత్సరం బాజా సే ఇండియా నిర్వహించడం మా గౌరవం. యువ ఇంజినీర్లు నేర్చుకుని, సృజనాత్మకతను ప్రదర్శించి, ప్రతిభను చాటుకునే వేదికగా ఈ పోటీ నిలుస్తుంది” అని అన్నారు.

### బాజా సే ఇండియా గురించి

బాజా సే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడే బాజా సే ఇండియా ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతి గది బయట అనుభవాత్మక విద్యను అందించే జాతీయ స్థాయి పోటీ అమెరికాలో సాల్ సే ఇంటర్ నేషనల్ ద్వారా ప్రారంభమైన మినీ బాజా సే నమూనా నా అనుసరించి, భారత్లో బాజా సే ఇండియా అభివృద్ధి చెందింది. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల విద్యార్థులు జట్లుగా కలిసి ఒక ఆల్-టెర్రె వాహనాన్ని రూపకల్పన చేసి, డిజైన్ చేసి, తయారు చేసి, స్టాటిక్, డైనమిక్ మరియ నాలుగు గంటల ఎండ్యూరెన్స్ పరీక్షల ద్వారా తమ ప్రతిభను నిరూపిస్తారు. 2007లో కేవలం 27 జటతో ప్రారంభమైన ఈ పోటీ, నేడు 200కి పైగా జట్టతో బహుళ విభాగాలుగా విసరించింది. ప్రస్తుతం ఏం బాజా(ఇంటర్నల్ కంబషన్), బాజా (ఎలక్ట్రిక్), హెచ్ బాజా (హైడ్రోజన్ సి ఎన్ జి). మరియు నిర్వహించబడుతోంది. ఏ బాజా(ఆటోనమస్) విభాగాలుగా

### బీవీఆర్ ఐ టీ గురించి

బి వి రాజు సాంకేతిక కళా శాల (బీవీఆర్ ఐ టీ), నర్సాపూర్, 1997లో స్థాపించబడిన స్వయం ప్రతిపత్తి గల ఇంజినీరింగ్ విద్యాసంస్థ. ఏం బాజా సే ఇండియా 2026కు ఆతిద్య సంస్థగా క్యాంపస్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక వేదికలు మరియు నిర్వహణ సహకారాన్ని అందిస్తోంది. బాజా సే ఇండియా 2024 (5) 6-11, 2024) ఈ బాజా సే ఇండియా 2025 విజయవంతంగా నిర్వహించింది ప్రస్తుతం ఏం బాజా సే ఇండియా 2026ను ఆతిథ్యం ఇస్తూ, దక్షిణ భారతదేశంలో వరుసగా మూడు ఎడిషన్లను నిర్వహించిన ఏకైక విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. క్యాంపస్లో ప్రత్యేకంగా నిర్మించిన ఏ టి వి ట్రాక్ మరియు గో-కార్టింగ్ ట్రాక్ ఉన్నాయి. సస్పెన్షన్, బ్రేకింగ్, యాక్సిలరేషన్, మరియు మాన్యువరబిలిటీ పరీక్షల కోసం రూపొందించిన ఈ ట్రాక్ లు దేశంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న అరుదైన ఆటోమోటివ్ పరీక్షా సదుపాయాలలో ఒకటిగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలరాజ్ సుబ్రహ్మణ్యం, టైటిల్ పర్సనల్ ప్రతినిధి శ్రవణ్ కుమార్, జెకె టైర్స్ అండ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ ఆఫీసర్ అరుణ్ జౌరా, లలిత పాత్ర కోబి కన్వీనర్ బాజా సే ఇండియా, సయ్యద్ అలీ



## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 25:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పూస వీరస్వామి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా పంపించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్డ క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ మెంబర్ సింగపంగా ప్రశాంతి రమేష్, మారగొని శంకర్ గౌడ్, మహమ్మద్ హర్షద్, బొమ్మర గొని రవి, రాసమల్ల వెంకటయ్య, రాసమల్ల సత్తయ్య, రాసమల్ల యాదగిరి, చెర్కా లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## గుల్మోహర్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం...



శేరిలిగంపల్లి ప్రభాత సూర్య :గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర మరియు వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వివరాలను యోగా గురువులు నూనె సురేందర్ మరియు వెంకటేష్ తెలియజేశారు.

### యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత మరియు బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50 యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్, బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ మరియు సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## అడవి జంతువుల రక్షణకై సోలార్ ఫెన్సింగ్

**తుర్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతసూర్య:** వ్యవసాయంలో అతిపెద్ద సమస్యల్లో అడివి జంతువుల సమస్య ఒకటి అని రైతులు వాపోతున్నారని జిల్లా వ్యవసాయ శాఖ ఏడిఏ శాంతి నిర్మల అన్నారు .బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిలుపు సంస్థ ఆధ్వర్యంలో 30 మంది రైతులకు సోలార్ పెన్సింగ్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ డి ఎస్ ఎస్ ప్రతినిధులు పద్మ, కన్నెగంటి రవి లు మాట్లాడుతూ అడవి జంతువుల సమస్యతో బహుళ పంటల విధానాన్ని మరచి రైతులు వరి పంట మాత్రమే పండిస్తున్నారని, అందుకు అడివి జంతువుల సమస్య ఒక కారణమని అన్నారు .ఈ సమస్యకు సోలార్ ఫెన్సింగ్ ఒక ప్రత్యామ్నాయంగా కనబడుతోందని దానికి దాతల సహాయం ద్వారా పైలెట్ గా చేసి చూపించామని పెద్ద ఎత్తున చేయాలంటే ప్రభుత్వం దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకునే విధంగా రైతులు ప్రయత్నించాలని కోరినట్టు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి మాట్లాడుతూ శాఖాపరమైన పరికరాలను తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, రైతు నేస్తం కార్యనిర్వాహణాధికారి కరుణాకర్ రెడ్డి ,పిలుపు సంస్థ వ్యవస్థాపకులు ఎం జనార్దన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు కృష్ణ, ఫాతిమా, స్వప్న ప్రవీణ్, సాహితి ,రైతులు పాల్గొన్నారు

## మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన గొల్ల కురుమ సంఘం నాయకులు



**గట్టుప్పల ప్రభాత సూర్య.ఫిబ్రవరి 25.:** గత ప్రభుత్వం లో మునుగోడు లో గొల్లకురుమలకు గొర్రెలపంపిణీ పథకంలో భాగంగా నగదును అకౌంట్లోవేసి ప్రభుత్వం అకౌంటును ఫ్రీజ్ చేయడం తో శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే సాంబశివరావు ఎమ్మెల్సీ సత్యం ఆధ్వర్యంలో గొల్ల కురుమ నాయకులు మంత్రి ని కలిశారు. బ్యాంక్ అకౌంట్ పనిచేయక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తమ కనీసం అవసరాలకు కూడ బ్యాంక్ అకౌంట్ వాడుకోలేకపోతున్నారని వెంటనే ఆకౌంట్ ఫ్రీజుని ఎత్తివేసి లబ్ధిదారులకు యధావిధిగా డబ్బులు ఇవ్వడంతో పాటు పథకాన్ని కొనసాగించాలని మంత్రిని ఎమ్మెల్సీ సత్యం యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జక్కలి ఐలయ్య యాదవ్ , మంగ వెంకటేశ్, కుండె సత్తయ్య,సురేష్ బూడిద లింగయ్య యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, పంగ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తాం: బాలానగర్ బీజేపీ శ్రేణులు



**బాలానగర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సూర్య) :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సమక్షంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్ కి చెందిన అత్తికారి మల్లేష్, అర్జున్, రాజులు, సురేందర్, బాలస్వామి ముదిరాజ్,కుమార్ గౌడ్, అనిల్, నాగరాజు,వినోద్ సాగర్,నాగరాజు సాగర్ బిజెపి పార్టీతీర్థం ఉచ్చుకున్నారు. ఈ యొక్క కార్యక్రమా నికి బాలానగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల మధు ఆధ్వర్యంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు జీడిమెట్ల రమేష్, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కొత్తూరు రమేష్, శివరంజని, రూప, బల్విందర్ సింగ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లోవోల్టేజ్ సమస్య పరిష్కార దిశగా మార్గం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముదంగుల నరసింహ

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 25(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం లో వోల్టేజ్ సమస్యను పరిష్కార దిశగా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో కరెంట్ ఏఈ దివ్య, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వేదుల సునీల్ రెడ్డి, ఉప్పల కృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ రత్తిపెల్లి యాదయ్య, పెద్దగోని కిష్టయ్య, లైన్మెన్ కృష్ణారెడ్డి, మహ్మద్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై అవగాహన సమావేశం..



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ సర్కిల్-50 కార్యాలయంలో డీసీ బాలకృష్ణ, డిఈ రూప దేవి ఆధ్వర్యంలో 100 ఫీట్ రోడ్డు చంద్రనాయక్ తండా వీధి వ్యాపారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను తప్పనిసరిగా స్వచ్ ఆటో టిప్పర్కే ఇవ్వాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఏలు అజారుద్దీన్, సంతోష్, అంకయ్య వ్యాపారులకు అవగాహన కల్పిస్తూ నగర పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ






**మాడుగులపల్లి, ఫిబ్రవరి 25:** వార్తా సేకరణలో నిరంతరం ప్రయాణించే జర్నలిస్టులు తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు. బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఎస్సై కృష్ణయ్య చౌరవతో, సర్పంచులు అరూరి నరేష్, అందం రేణుక యాదయ్యల ఆర్థిక సహకారంతో వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖను, సహకరించిన సర్పంచులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## మంజీరా పైపులైన్ లీకేజీని పరిశీలిస్తున్న జాగృతి నాయకుడు కొల్లూరు కుమార్ కురుమ...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మదినాగుడా డివిజన్ పరిధిలోని మదినాగుడా ద్వారకా నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో మంజీరా పైపులైను పగిలి నీరు వృధా అవ్వడంతో తెలంగాణ జాగృతి నాయకుడు కొల్లూరు కుమార్ కురుమ సంబంధిత హెచ్ యం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులకు తెలిపి మంజీరా పైపులైను లీకేజీని బాగు చేయించారు. ఈ కార్యక్రమంలో మదినాగుడా డివిజన్ తెలంగాణ జాగృతి నాయకుడు కొల్లూరు కుమార్ కురుమ, హెచ్ యం డబ్ల్యు ఎస్ ఎస్ బి వర్కర్లు పాల్గొన్నారు.

# పసిబిడ్డను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

- కుమ్మెర సర్పంచ్ను వెంటనే సస్పెండ్ చేయాలి
- దాడికి పాల్పడిన పెత్తందారులపై అట్రాసిటీ కేసు పెట్టాలి
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 25:** నాగర్ కర్నూల్ తాడూర్ మండలం కుమ్మెర జాతరలో 2నెలల పసిబిడ్డను కాలుతో తన్ని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి న్యూ బస్టాండ్ వద్ద ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ కుమ్మెర జాతరలో రజకులు, దళితులపై పాశవికంగా దాడి చేసి రెండు నెలల పసికందును హత్య చేసిన అగ్రకుల పెత్తందారులపై హత్యా కేసు, అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన సభ్య సమాజం సిగ్గు పడేలా ఉన్నదని అన్నారు. పెత్తందారులు బాధిత కుటుంబ సభ్యులను చిత్ర హింసలు పెడుతున్నా పోలీస్ ప్రేక్షక వహించారని అన్నారు. నిందితులను వదిలిపెట్టి, బాధితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐ,ఎస్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న గ్రామ సర్పంచ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ముఖ్య మంత్రి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. భాదిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారికీ సిపిఎం పోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి సాయిలు, జిల్లా కమిటీ సభ్యుడు యం యాదగిరి, నాయకులు అశోక్, రమేష్ గౌడ్, ఆశన్న గౌడ్,మంజుల,సతీష్, అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అసభ్య పదజాలంతో ఎమ్మెల్యేపై చౌకబార్ మాటలు మాట్లాడడం సరైంది కాదు...

## విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్




**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** ప్రజల హక్కులను పరిరక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడిన మాటలు అన్నీ వెనక్కి తీసుకోవాలని, పెబ్బేరు సంత ప్రజలకు అంకితం చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మానుకోవాలి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారీ, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ శరవందలు మాట్లాడుతూ.... ఎన్నో ఏండ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత పెబ్బేరు ప్రజలకు జీవనోపాధి గా ఆసరాగా నిలుస్తున్న సంతను బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సంతను కబ్జా చేసే కుట్రలు చేయడం వల్ల ఆటంకాలు ఎదురయ్యాయి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న స్థలాన్ని, పెబ్బేరు సంత స్థలాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అనుచరుడికి కట్ట పెట్టేందుకు కుట్రలు చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి చేసిన భూ కబ్జా విషయాలపై ప్రజలకు తెలియచెప్పిన ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే పై అసభ్య పదజాలం తో మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజల కోసం అండగా ఉంటూ ప్రజల పక్షిపాతిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఆరోపణలు సహించబోమన్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. వరుసగా ఓటమిని అంగీకరించలేకనే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అక్కస్సుతో ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా సేవలందించిన మీరు అసభ్య పదజాలంతో దూశించడం పై తప్పుబాట్టారు. సభ్య సమాజానికి మానవ విలువలను నేర్పించాల్సిందిపోయి, నోటికికొచ్చిన మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపును స్వీకరించలేక, ఓర్వలేని తనంతో, కాంగ్రెస్ పార్టీ నాయ కులపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణ లు చేస్తున్నారన్నారు. రాజకీయ విలువలతో కూడిన సమాజాల్లో అన్యాయం జరుగుతున్న సంఘటనలు స్పందించి తనవంతుగా బాధ్యత వహించాలని హితువు పలికారు. ఈ సమావేశంలో ప్రముఖ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పరశురాం, కాంగ్రెస్ నాయకులు శివ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, తిరుపతయ్య, పలువురు ఉన్నారు.

## మోడల్ స్కూల్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు శ్రీనివాస నగర్ మోడల్ స్కూల్లో బుధవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.వాణి మాట్లాడుతూ సోషల్ మీడియాపై పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించారు పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను సర్పంచ్ వి. మంగాదేవి, ఉప సర్పంచ్ నాగలక్ష్మి, తుంగపాడు ఉప సర్పంచ్ నర్సింహులు అందజేశారు. బేటి బచావో-బేటి పడావో(బీబిబిపి) కార్యక్రమంలో ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలున్నాయన్నారు. ఆడపిల్లలు వద్దనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయాలని అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదన్నారు. టోల్ ఫ్రీ నెంబర్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఆడపిల్లల చదువు గురించి ఆడపిల్లల భద్రత గురించి అక్రమ దత్తత గురించి డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోకూడదని అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరికీ ఉందన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, అంగన్వాడి టీచర్ దుర్గాభవాని, సక్కు, లలిత పాల్గొన్నారు.



## రోడ్డు విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2:-( ప్రభాత సూర్య) మిర్యాలగూడ పట్టణం ప్రధాన సాగర్ రోడ్డు విస్తరణలో భాగంగా సైడ్ మురుగు కాల్వల నిర్మాణ పనులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బుధవారం తెల్లవారుజామున పరిశీలించారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తోఆయన మాట్లాడి పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు ఉపయోగకరంగా నిర్మించాలని ఆయన కోరారు. త్వరగా ప్రజల ఉపయోగానికి తీసుకొని రావాలని సూచించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**తుర్కపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతసూర్య::** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి గుట్టపైన బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు .అనంతరం భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు అప్పల గోపాల శర్మ ,సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్, ఉప సర్పంచ్ బాల్నర్సయ్య, కమిటీ సభ్యులు పలుగుల లింగయ్య, తడక బాలరాజు తోడేటి జహంగీర్ ,పలుగుల నర్సింగరావు, పోగుల నర్సింలు, పలుగుల వెంకటేశ్వర్లు, మంగయ్య గారి వెంకటేష్, దుబ్బాక రవి, హరీష్ గౌడ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన

డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం • రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత "సురక్షిత ప్రయాణం • సంతోషకర గమ్యం" • జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్






**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మండలం (ఫిబ్రవరి 25) ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించబడినవి. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం మరియు సమీప చూపు (ఎఅంఅశీఅ ూవర్), కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి (జుఎవ ూతీవంంబతీవ) పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, "డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుంది. ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు.ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య" అని పేర్కొన్నారు. ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్ మరియు ఇతర వాహనదారులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు.రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.అలాగే రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించడం జరిగింది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని,"సురక్షిత ప్రయాణం -- సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు.అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,ఎస్బి సీఐ రాము,మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, మాడుగులపల్లి ఎస్సై కృష్ణ, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది,మండల ఏంపిడిఓ, ఏంఆర్ఓ,వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో దూదేకుల ఫెడరేషన్ కు మంత్రి పొంగులేటి కి వినతి

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న దూదేకుల నూర్ భాషా కులస్తుల కొరకు ఫెడరేషన్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని మినిస్టర్ నివాసం నందు కలవడం జరిగింది 2008 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి ఇచ్చిన జీవో నెంబర్ 125 ను అమలు చేయాలని ఆ జీవో కాపీ తో సహా వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఇందు కొరకు మంత్రి పొంగులేటి వెంటనే స్పందించి బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ కు రిఫర్ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ను దూదేకుల సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.త్వరలో తెలంగాణ రాష్ట్ర దూదేకుల కులానికి ఫెడరేషన్ ఏర్పాటు జరగనున్నది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ గౌరవ అధ్యక్షులు ఇమాం భాయ్ అమ్మపాలెం సర్పంచ్ షేక్ గాలిబ్ పాషా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం షేక్ లతీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా ఆర్గనైజింగ్



సెక్రెటరీ మహమ్మద్ సుభాని బాబు సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25:-( ప్రభాత సూర్య ):** మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో బుధవారం యశోద ఆసుపత్రి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంపును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సర్పంచ్ సందీప్ కుమార్ ప్రారంభించారు. హెల్త్ క్యాంప్ కి వచ్చిన గ్రామస్థులకు మధ్యాహ్న భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గ్రామాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించి గ్రామస్థులకు వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ వారిని, యశోద హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ 7 పరీక్ష కేంద్రాల్లో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25:- (ప్రభాత సూర్య) :** ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు పక్కడ్బంది ఏర్పాట్ల మధ్య మిర్యాలగూడ పట్టణంలోని 7 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా బుధవారం ప్రారంభమయ్యాయి. మిర్యాలగూడ పట్టణంలోని చర్చి రోడ్డులోని కేవీఎన్ జూనియర్ బాలుర కళాశాల, హనుమాన్ పేటలోని కేవీఎన్ బాలికల (సాకేత) కళాశాల, శ్రీ అరోరా జూనియర్ కళాశాల, సినాప్సి జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల, మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట బైపాస్ గాయత్రీ నగర్ గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట, 45 నిమిషాల ముందే చేరుకోవడంతో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. ఉదయం 8:30 గంటల నుంచి కేంద్రం హాల్లోకి అధికారులు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా తనిఖీ చేసి పంపించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఇద్దరు పోలీసులు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిని నియమించారు. గురుకుల జూనియర్ కళాశాలను డిఇసి మెంబర్లు పద్మ, మరో ఇద్దరు రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తనిఖీ చేశారు. ఆయన వెంట సిట్టింగ్ స్క్వాడ్ సత్యనారాయణ, సిఎస్ కృష్ణ నాయక్, డివో హరికృష్ణలు ఉన్నారు.



# ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి25 :** జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్ ఏ ఈ ఓ లకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 3,750 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు.కలెక్టరేట్ సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లతో ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 1,850 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు లాభాలపై రైతులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించి , లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా యూరియాకు ఎలాంటి కొరత లేదని సరిపడి యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలోగా చేయాలనీ సూచించారు. రైతు బీమా కు సంబంధించి క్లియర్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వర్, గోద్రెజ్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ , ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు,ఏ.డి ఏ లు, ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో నకిలీ కంటి డాక్టర్ల గుట్టు రట్టు చేసిన పోలీసులు

## రాష్ట్ర వైద్య బృందం తనిఖీలో బయటపడ్డ బాగోతం

**మిర్యాలగూడ ఫిబ్రవరి 25:- (ప్రభాత సూర్య):** అర్హత లేకున్నా కంటి వైద్యుడినని (ఆప్తమలజిస్ట్)చెప్పి వేరొకరి పేరు మీద తానే డాక్టర్ అని చెప్పుకొని ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం చేస్తు మోసం చేస్తున్న వ్యక్తి, మరో నల్గురిని మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసు సిబ్బంది అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డి ఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో పట్టణంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం ప్రైవేట్ ఆసుపత్రులు తనిఖీ చేసి వెళ్లి అర్హత లేని ఆసుపత్రుల, వైద్యుల నివేదికను సమర్పించారని ఆ నివేదిక ఆధారంగా ఆరుగురు నకిలీలలో ఐదుగురు పజ్జూరి వికాస్ కుమార్, వల్కి శ్రీను, పేమ్మి వెంకటేష్, బణావత్ శివాకొటేశ్వర్రావు, గడ్డం నాగరాజులను అరెస్టు చేసినట్టు తెలిపారు. మిర్యాలగూడ పట్టణం డాక్టర్స్ కాలనీలో బాలాజి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పక్కన ఖాజా లతీఫుద్దీన్ కమర్షియల్ బిల్డింగ్ లో పజ్జూరి వికాస్ కుమార్ అనే డిగ్రీ డిస్కాంటిన్యు చేసి 2007-2009 వరకు సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో డిప్లమా ఇన్ ఆప్తమాలమిక్ అసిస్టెంట్ (డిఓఎ)కోర్సు చదివాడన్నారు. డిఓఎ కోర్సు అనంతరం హైదరాబాద్ బ్రాన్స్ ఐ క్లినిక్ లో, శ్రీ నేత్రాలయ ఐ ఆసుపత్రిలో ఆప్తమాలిక్ అసిస్టెంట్ గా సుమారు 5 సంవత్సరాల వరకు పనిచేశాడని తదుపరి మిర్యాలగూడ హనుమాన్ ఐ క్లినిక్ లో కూడా ఆప్తమాలిక్ అసిస్టెంట్ గా సుమారు 6 సంవత్సరాల వరకు పనిచేసి అక్కడ పని మానేసి, నేనే ఆప్తమాలజిస్టుగా రోగులకు చికిత్స చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్ ను 2021 సంవత్సరంలో స్థాపించాడన్నారు. అప్పటినుడి సదరు వికాస్ కుమార్ తను కేవలం ఆప్తమాలజిస్ట్ వద్ద అసిస్టెంట్ గా వుండే అర్హత మాత్రమే కలిగి వున్న కానీ జనాలకు నమ్మించుటకు ఆసుపత్రిలో స్పెషలిస్ట్ ఆప్తమాలజిస్ట్ ను కన్సల్టెంట్ గా నియమించుకొని అతని పేరు మీద ప్రిస్క్రిప్షన్ ప్రింట్ చేయించి అతనే ఆసుపత్రికి వచ్చి రోగులకు చికిత్స చేస్తున్నట్లు గా నమ్మిచి, ఆసుపత్రి కి వచ్చే అందరికీ నేనే ఆప్తమాలజిస్టునని చికిత్స చేస్తున్న పజ్జూరి వికాస్ కుమార్ హాస్పిటల్ కు మిర్యాలగూడ హౌసింగ్ బోర్డుకు చెందిన బైరెడ్డి పద్మ అనే మహిళ జూన్ 8, 2025న రాగా ఆమె కుడికన్నును పరీక్షించి కుడికంటిలో చుక్క ఉన్నదని, కుడి కన్నుకు సర్జరీ చేయాలని తనే నిర్ణయించి డాక్టర్ ను పిలిపించి, అతనితో అన్ని టెస్ట్ లు అయిపోయినవి సర్జరీ ఖచ్చితంగా చేయాలని చెప్పి, మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయములో సర్జరీ చేయించినాడు. సర్జరీ అనంతరం ఆమె మరుసటి రోజే హాస్పిటల్ కి వచ్చి నా కుడి కన్ను పూర్తిగా కనపడట్లేదని చెప్పగా విషయం సదరు డాక్టర్ కు చెప్పకుండా, తనే ప్రిస్క్రిప్షన్ పై కొన్ని మందులు వ్రాసి ఇచ్చినాడని ఫలితంగా ఆమె కంటి





చూపు మందగించినది. పైగా మూడు నెలల క్రితం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం సైతం తనిఖీలు చేసి కొన్ని కంటి ఆసుపత్రులు శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్', శాలిని ఐ ఆసుపత్రి, యశస్వి కంటి ఆసుపత్రి, అన్నపూర్ణ కంటి ఆసుపత్రి, రాఫ ఐ క్లినిక్ లను తనిఖీ చేసి ఆయా ఆసుపత్రులలో పని చేసే వారు ఆప్తమాలజిస్టులు కాదని, వారికి ఆధునిక వైద్యం లేదా నేత్రవైద్యం చేయడానికి ఎలాంటి అర్హతలు లేవని కేసులు పెట్టారన్నారు. ఈ విషయములో మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగభూషణ రావు దర్యాప్తు చేసి ఆప్తమాలజిస్టుగా అర్హత లేకున్న వేరొకరి పేరు మీద తానే డాక్టర్ అని చెప్పుకొని ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్యం చేస్తు మోసం చేస్తున్న సదరు పజ్జూరి వికాస్ కుమార్ ని అరెస్టు చేశామని ఆయన తెలిపారు. నిందితుడు పజ్జూరి వికాస్ కుమార్ డిప్లమా ఇన్ ఆప్తమాలమిక్ అసిస్టెంట్ (డిఓఎ)గ్రామం రావులపెంట వేములపల్లి మండలం అన్నారు. కేసును చేదించి నేరస్తున్ని పట్టుకున్న ఇన్స్ పెక్టర్ ఎం.నాగభూషణరావు, ఎస్ఐ. ఎ.సైదిరెడ్డి, హెడ్ కాన్స్టేబుల్ రాజారం, కాన్స్టేబుల్స్ వీర బాబు, నర్సింహా, ప్రసాద్ లను కె.రాజశేఖరరాజు అభినందించారు. సమావేశంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ జె. సోమనర్సయ్య, ఎస్ఐ బి. రాంబాబు ఉన్నారు. నిందితులను స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జ్యూడిషల్ కస్టడీకి ఆదేశించారు.

# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను

# కఠినంగా శిక్షించాలి: సీఎం నోరు విప్పాలి

## హంతకులందరిని తక్షణమే రిమాండ్ చేయాలని తుర్కయాంజల్ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం నిరసన

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్నిరెడ్డి తుకారం రెడ్డి,మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 8మంది హంతకులను 24 గంటల్లో తక్షణమే రిమాండ్ చేయాలని సీపీఎం పార్టీ తుర్కయాంజల్ మున్సిపల్ కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.. హంతకులందర్నీ 24 గంటల లోపు తక్షణమే అరెస్టు చేయాలని కేసు నమోదు చేయాలని అగ్రకుల పెత్తందారుల ఆగడాలు నశించాలని పెద్దపెట్టను నినదాలు చేశారు.సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తుర్కయాంజల్ మునిసిపల్ కార్యాదర్శి డి కీషన్, కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాశ్ కారత్ లు ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టంచడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రషీదు ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే రజక యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా




రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. డిఎస్పీ శ్రీనివాస్ ముందు హంతకులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా బాధితులపై కేసు పెట్టారని చెప్పారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయన్నారు హత్య జరిగితే ముందస్తు మర్డర్ గా అటెంప్ట్ మర్డర్ గా కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు.హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించలేదన్నారు సీఎం సొంత జిల్లాలో ఈ ఘటన జరిగితే ముఖ్యమంత్రి ఎందుకు మౌనం పాటిస్తున్నారని విమర్శించారు తక్షణమే సీఎం నోరు విప్పాలని డిమాండ్ చేశారు తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరు భాస్కర్, పార్టీ నాయకులు జె జ్యోతిబసు, ఆటో యూనియన్ నాయకులు రైతు వెంకటయ్య, బక్కయ్య, డేవిడ్, బుచ్చయ్య, స్వామి, రాఘవేంద్ర, సంజీవ, యాదమ్మ,లలిత, పార్వతమ్మ,సాలయ్య, ఎకో సామి,తదితరులు పాల్గొన్నారు.



## దళిత మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### డిఎస్పీ రాజశేఖరరాజుకు దళిత సంఘాల వినతి

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 25:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ కాలనీలో దళిత మహిళ మొండికత్తి జానకమ్మపై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రాత్రి మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు కు దళిత ఐక్య సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో దళిత ఐక్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం...




**మాదాపూర్ ప్రభాత సూర్య :** ప్రాణాపాయం లేని సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం వాహనదారుల్లో కొత్త చైతన్యాన్ని నింపుతోంది. బుధవారం 100 ఫీట్ జంక్షన్ సమీపంలోని తేజస్విని టాటా మోటార్స్‌లో జరిగిన ఈ అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, ఎస్ఐ టీవీ రావు పాల్గొని రహదారి నిబంధనలపై దిశానిర్దేశం చేశారు. వాహనం నడిపేటప్పుడు లేన్ క్రమశిక్షణ పాటించాలని, హెల్మెట్ కేవలం రైడర్‌కే కాదు వెనుక కూర్చునే పిలియన్ రైడర్‌కు కూడా ప్రాణ రక్షణగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించిన పోలీసులుడిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను ఎలా దూరం పెట్టవచ్చో ఇంటరాక్టివ్ సెషన్ ద్వారా అవగాహన కల్పించారు. టాటా మోటార్స్ జీఎం రాజు నేతృత్వంలో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో, చిన్నపాటి అజాగ్రత్తలు కుటుంబాలకు తీరని లోటును మిగిలిస్తాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్, ఆర్ ఐ శ్రీకాంత్, ఎస్ఐపి టీవీ రావు, జి.ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2026 సత్తా చాటిన సిబ్బందిని అభినందించిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే




**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2026 సైబరాబాద్ లో ఈ నెల 18 వ తేదీ నుంచి 21 వరకు నిర్వహించారు. అందులో భాగంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన జటవత్ అశోక్ హెడ్ కానిస్టేబుల్-3685 వుషు, పెన్కాక్ సిలాట్ విభాగంలో బంగారు పతకాలు-2, కాంస్య పతకాలు-02 సాధించగా మూడవత్ అనిల్ కానిస్టేబుల్ ఏఆర్పీసీ 12378, టేక్‌వాండో,వుషు, పెన్కాక్ సిలాట్ విభాగంలో బంగారు పతకం- 02, రజతం-01, కాంస్యం-01 సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు రాజేంద్రనగర్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే అభినందనలు తెలియజేశారు.

## ప్రజలందరికీ విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం




### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి ఫిబ్రవరి 25 ప్రభాత సూర్య న్యూస్ :** ప్రజలందరికీ విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామములో సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించడమే రేవంత్ సర్కార్ లక్ష్యమన్నారు. దాతృత్వం కు మిర్యాల సోదరులు రాశీమ్మూర్తి, సుధాకర్, వెంకటేశ్వర్లు నిలిచారని కొనియాడారు.మనం సంపాదించిన సంపదను ఇతరులకు పంచడంలో సంతృప్తి లభిస్తుందని అన్నారు .మారుమూల ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు లో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చామని పేర్కొన్నారు. మెగా హెల్త్ క్యాంపు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఏ ఆపద వచ్చిన గ్రామ ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్, ఎలికంటి భరత్, ఉపసర్పంచ్ శాలెం రాజు, రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్, ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహాదేవ్,జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,కొండ సంతోష్, రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయండి

### మంత్రి దామోదర రాజనర్సింహను విన్నవించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్ సీ పరిమిత సదుపాయాలతో ఉన్నందున, స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీన్ని మారుస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు, ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలో 200 చెట్ల నరికివేత

### ప్రకృతి వనాలపై పగబట్టడం దుర్మార్గమైన చర్య అన్న కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి 25(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ కబంద హస్తాల్లో చిక్కుకుని రెండేళ్లుగా విలవిలలాడుతున్న తెలంగాణలో మనషులనే కాదు.. చివరికి పచ్చని చెట్లను కూడా బతకనివ్వడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి పల్లెలో పచ్చదనం ఉండాలనే మహోన్నత లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన ప్లలె ప్రకృతి వనాలపై కూడా పగబట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మహబూబ్ నగర్‌లోని దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలోని 200 చెట్లను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులే నిర్ధాక్షిణ్యంగా నరికివేయడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. పదేళ్లపాటు ఆహ్లాద వాతావరణంలో కళకళలాడిన ప్లలెలను అన్నిరకాలుగా ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ నిజస్వరూపం రోజుకో రూపంలో బయటపడుతోందని తెలిపారు. ఇప్పటికే చెక్ డ్యామ్‌లను పేల్చివేస్తున్నారని.. చెరువులను చెరబట్టారని.. వ్యవసాయాన్ని కుప్పకూల్చారని.. కులవృత్తులను కాలరాశారని పేర్కొన్నారు. ఇప్పుడు నీడనిచ్చే చెట్లను కూడా అడ్డంగా నరికేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఈ దుశ్చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'పల్లె కన్నీరు పెడుతుందో' అని మరోసారి పాడుకునే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలోని ప్రతి గ్రామం తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.






విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం చేసుకున్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన భూసేకరణ సమస్యలు ఎదురయ్యాయి.. కొందరు రైతులు కోర్టుకు వెళ్లడంతో ఇబ్బందులు వచ్చాయి. అయితే ప్రభుత్వం రైతులకు పరిహారం పెంచడంతో భూసేకరణ వేగవంతం అయ్యింది. తాజాగా మిగిలిన ఒక్క రైతు కూడా భూసేకరణకు అంగీకారపత్రం ఇచ్చారు.విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. భూసేకరణ సమస్యలన్ని కొలిక్కి వచ్చాయి.. అవాంతరాలన్నీ దాటుకుని శంకుస్థాపనకు సిద్ధమవుతున్నారు. భూసేకరణకు ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల్ని ఒప్పించి పరిహారం కూడా జమ చేశారు. ఈ భూసేకరణ ప్రక్రియలో మిగిలిన ఒక్క రైతు కూడా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో గూగుల్ డేటా సెంటర్‌కు అడ్డంకులు తొలగిపోయాయి.. అన్నీ కుదిరితే వచ్చే నెలలోనే శంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించి భూసేకరణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తర్లువాడ రైతుల పేరుతో భూసేకరణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత ఊహించని విధంగా కొందరు రైతులు తమ సంతకాలను ఫోర్జరీ చేసి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై ఆర్డీవో విచారణ కూడా జరిపారు. కొంతమంది రైతుల్ని ప్రలోభాలకు గురిచేసినట్లు తేలిందని వార్తలొచ్చాయి. తమకు భూములు ఇస్తే లక్షల్లో ఇస్తామని.. ప్లాట్ డెవలప్‌చేసి ఇస్తామని నమ్మించినట్లు గుర్తించారు. భూములు ఇచ్చేందుకు ఓకే చెబితే చాలు.. చెప్పిన దాంట్లో 50శాతం బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తామంటూ

# గూగుల్.. అడ్డంకులు ల్లేవ్

ఆఫర్లు ఇచ్చారు.ఆ వెంటనే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. రైతుల సమస్యలు, భూసేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత పరిహారాన్ని పెంచారు.. గతంలో రూ.17 లక్షలుగా ఉన్న పరిహారాన్ని.. రూ.40 లక్షలకు పెంచారు. అంతేకాదు 20 సెంట్ల భూమిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు రికార్డుల్లో లేని శివాయ్ జమేదార్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ రైతులకు పరిహారాన్ని ఎకరాకు రూ.10 లక్షలకు పెంచారు. ఇటు ఇంటికో ఉద్యోగం, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షాపు ఇలా హామీలు ఇచ్చారు. 520 మంది రైతులకు బంజరు భూముల అభివృద్ధి పథకం కింద 3సెంట్ల నివాస స్థలాలు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వం పరిహారం పెంచడంతో పాటుగా మరికొన్ని వరాలు ప్రకటించడంతో రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు.ఈ భూసేకరణ ప్రక్రియలో ఒకే ఒక్క రైతు మిగిలారు. గణేష్ అనే రైతు మొన్నటి వరకు భూమిని ఇచ్చేందుకు నిరాకరించారు. ఆయన కూడా చివరికి భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును రెండు రోజుల క్రితం కలిసి తన అసైన్డ్ భూమి రూ.1.94 ఎకరాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారుల్ని కలిసి భూమిని ఇచ్చేందుకు అంగీకార పత్రాలను సమర్పించారు. దీంతో భూసేకరణకు లైన్ క్లియర్ అయ్యింది. మరోవైపు విశాఖపట్నంలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌కు అదనపు భూముల్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అదనపు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రైడెన్‌కు 480 ఎకరాలు కేటాయించేందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు దానిని 601.40 ఎకరాలకు పెంచారు. రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెయ్యి మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !

**ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి.**




ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

# అజారుద్దీన్‌కు పదవీ గండం

అనూహ్యంగా మంత్రి అయిన అజారుద్దీన్‌ను పదవీ గండం వెంటాడుతోంది. గతేడాది జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటికే మూడున్నర నెలలు గడిచిపోయింది. కానీ అజార్ ఇప్పటివరకు అటు అసెంబ్లీకి కానీ..ఇటు మండలికి కానీ ఎన్నిక కాలేదు. ఆరు నెలల్లోపు ఏదో సభకు ఎన్నిక కాకపోతే ఆయన పదవి ఊస్ట్ అవడం పక్కా.దీంతో అజారుద్దీన్ విషయంపై కాంగ్రెస్ పెద్దలు పెద్ద కసరత్తే చేస్తున్నారట. అజారుద్దీన్‌ను పదవీ గండం నుంచి గట్టెక్కించేందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ స్కెచ్ వేస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా వ్యూహాలకు పదును పెడుతున్నారట. ఈ దెబ్బతో ఇటు రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ, త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి మార్గం సుగమమం కానున్నట్లు తెలుస్తోంది.అజారుద్దీన్ను ఎమ్మెల్సీగా చేసే ఆలోచనలోనే మంత్రివర్గంలోకి తీసుకుంది ప్రభుత్వం. కానీ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై సస్పెన్స్ వీడటం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం నామినేట్ చేసింది. వీరి నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకం చెల్లదని వారి పదవులను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది.గత ఏడాది ఆగస్ట్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులపై చర్చించిన మంత్రిమండలి ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గవర్నర్‌కు ఫైల్ పంపింది. అయితే కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకంపై వేసిన కేసులో తాము తుది తీర్పు ఇచ్చేంత వరకు కొత్త నియామకాలు చేపట్టొద్దని సుప్రీంకోర్టు చెప్పడంతో కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. అయితే ఇంతలోపే అజారుద్దీన్ మంత్రిగా పదవి చేపట్టి ఆరు నెలల పూర్తి అయ్యే పరిస్థితి వస్తుంది. దీంతో కొత్త ఫార్ములాకు ప్లాన్ చేస్తున్నారట సీఎం రేవంత్.వచ్చే ఏప్రిల్ 30 నాటికి అజారుద్దీన్ ఎమ్మెల్సీగానో లేదా ఎమ్మెల్యేగానో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. అలా చేయకుంటే మంత్రి పదవికి గండం తప్పదు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా శాసనసభకు ఎలాంటి ఎన్నికలు లేకపోవడంతో ఇక ఎమ్మెల్సీగానే ఎన్నిక కావాల్సి ఉంది.




అయితే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశం సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉంది. ప్రొ.కోదండరామ్, అజారుద్దీన్ను ఎమ్మెల్సీగా నియమించాలని క్యాబినెట్ నిర్ణయించినా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో సస్పెన్స్ కొనసాగుతోంది. అజారుద్దీన్ను పదవీగండం నుంచి గట్టెక్కించేందుకు..రేవంత్ వ్యూహాన్ని రచిస్తున్నారట. ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా ఉన్నవారిలో ఒకరి చేత రాజీనామా చేయించి వారి స్థానంలో అజారుద్దీన్ను మండలికి పంపించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్సీగా రాజీనామా చేయబోయే నేతకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసే అవకాశం ఉందట. అయితే అజారుద్దీన్ కోసం ఎమ్మెల్సీ సీటుకు రాజీనామా చేసే నేత ఎవరో.? రాజ్యసభకు వెళ్లేదెవరో.? వేచి చూడాలి.

# కవిత పార్టీ టీపీజేపీ ?



ఈ ఏడాది మేలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. మే మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీ పేరు ప్రకటిస్తామని, పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని కూడా హింట్ ఇచ్చారామె. అంతేకాదు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని.. నా మొదటి ఛాయిస్ సిద్ధిపేట.. రెండో ఛాయిస్ బోధన్ అని కవిత చెప్పారు. ఈ క్రమంలో కవిత పార్టీ పేరు ఇదే అన్న ప్రచారం జరుగుతోంది. కవిత తన పార్టీ పేరును ఠూజీూ గా నిర్ణయించినట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నామకరణం చేసినట్లుగా సమాచారం. తన పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని చెప్పిన కవిత.. అన్నట్లుగానే ఇప్పుడున్న తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చేస్తూ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నిర్ణయించారని తెలుస్తోంది. కార్మిక దినోత్సవం రోజైన మే 1న పార్టీ ఆవిర్భావ ప్రకటన చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇక పసుపు, ఎరుపు రంగుల్లో పార్టీ జెండాను రూపొందిస్తున్నట్లు సమాచారం. గతంలో టీడీపీ వెంట బీసీ ఓటు బ్యాంక్ ఉండేది. ఆ ఓటు బ్యాంక్ ను తనవైపు తిప్పుకునేలా పసుపు టచ్ ఇస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో నడుస్తున్న చర్చ.ఇక పార్టీ గుర్తుగా కాగడా లేదా కళ్లజోడు గుర్తుపై కవిత ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేట, బోధన్.. ఈ రెండు చోట్ల నుంచి కవిత బరిలోకి దిగుతారనే టాక్ వినిపిస్తోంది.ఆర్టీసి కార్మికుల సమ్మె విషయంలో బీఆర్ఎస్ పట్టించుకోలేదనే కోపం కార్మికుల్లో ఉంది. బిల్లుల చెల్లింపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంటే బీఆర్ఎస్ ప్రభుత్వం నయం. రెండేళ్లలో ఆర్టీసీలో సింగిల్ పర్మినెంట్ రిక్రూట్మెంట్ లేదని కవిత అన్నారు. ఫ్యూచర్‌లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఉండదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. ప్రధాన ప్రతిపక్షం మేమే అవుతాం.. చూస్తూ ఉండండి అంటూ కవిత అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి మేమే వస్తామని, ప్రయారిటీల ఆధారంగా మేము సమస్యలపై పోరాటం చేస్తున్నామని కవిత చెప్పుకొచ్చారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని కవిత స్పష్టం చేశారు. మా పార్టీ నేతలు మున్సిపాలిటీల్లో గెలిచిన తరువాత వాళ్లకు ఫోన్లు చేసి ఒత్తిడి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తుంది. కొత్త తరహా రాజకీయం కాంగ్రెస్ చేయడం లేదని కవిత అన్నారు.నేను పెట్టబోయే పార్టీ వ్యక్తుల మీద నడవదు.. వ్యవస్థల మీద నడవాలి. ప్రాంతీయ పార్టీ లీడర్ సెంట్రిక్ ఉంటుంది. కానీ, వ్యవస్థ నిర్మాణం జరగాలి. సైద్ధాంతిక పునాది ఉండాలని.. ఆ మేరకు పార్టీ నిర్మాణం ఉంటుందని కవిత చెప్పారు.ఆడవాళ్లు అని అవమానించొద్దు. షర్మిల ఈరోజు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారు. షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ఇక్కడ ప్రజలకు నచ్చలేదు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా..? నా లైన్లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది. తెలంగాణ వాదమే మా పార్టీ మొదటి లైన్ అని కవిత స్పష్టం చేశారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చిన వాళ్లు కేంద్ర మంత్రులు అయ్యారు. కొత్త తరానికి పెట్టబోయే పార్టీలో అవకాశం ఉంటుందని కవిత చెప్పారు



## విజయ్‌- రష్మిక పెళ్లి..
# ముహూర్తం టైమ్‌ ఫిక్స్‌

టాలీవుడ్‌ మోస్ట్‌ ఫేవరేట్‌ జంట రష్మిక- విజయ్‌ దేవరకొండ మరికొన్ని గంటల్లో పెళ్లి బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఇప్పటికే ఉదయ్‌పూర్‌లో ఫుల్‌గా సెలబ్రేషన్స్‌లో మునిగిపోయారు. వీరిద్దరి గ్రాండ్‌ వెడ్డింగ్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు పాల్గొంటున్నారు. విజయ్‌- రష్మిక ఈనెల 26న మూడుముళ్ల బంధంతో ఒక్కటి కాబోతున్నారు. ఆన్‌ స్క్రీన్‌లో ఇప్పటికే పెళ్లి పీటలెక్కిన ఈ జంట.. రియల్‌ ?లైఫ్‌లోనూ వివాహం చేసుకోబోతున్నారు. రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఈ గ్రాండ్‌ వెడ్డింగ్‌ జరగనుంది. ఫిబ్రవరి 26న అంటే గురువారం విజయ్‌ దేవరకొండ- రష్మిక పెళ్లి జరగనుంది. ఉదయం ఏడున్నర గంటలకు బరాత్‌ కార్యక్రమం ఉంటుందని సన్నిహితులు తెలిపారు. రేపు ఉదయం 10.10 నిమిషాలకి తెలుగు సాంప్రదాయం ప్రకారం వివాహ ముహూర్తం ఫిక్స్‌ చేశారు. అంటే అదే సమయానికి రష్మిక మెడలో మూడు ముళ్లు వేయనున్నారు విజయే దేవరకొండ. ఆ తర్వాత అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు కన్నడలో కొడవ సాంప్రదాయం ప్రకారం మరోసారి వివాహ కార్యక్రమం జరగనుంది. అంటే రెండు పద్ధతుల్లో వీరి పెళ్లి వేడుక గ్రాండ్‌గా జరగనుంది. ఈ క్షణం కోసమే విజయ్‌- రష్మిక ఫ్యాన్స్‌ వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ పెళ్లి తర్వాత టాలీవుడ్‌ ప్రముఖుల కోసం మార్చి 4న హైదరాబాద్‌లో గ్రాండ్‌ రిసెప్షన్‌ జరగనుంది.

# బాలీవుడ్‌లోకి కిరణ్‌ అబ్బవరం

టాలీవుడ్‌ యంగ్‌ హీరో కిరణ్‌ అబ్బవరం తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయబోతున్నారు. 'క' చిత్రంతో పాన్‌-ఇండియా స్థాయిలో తన సత్తా చాటిన కిరణ్‌, ఇప్పుడు బాలీవుడ్‌ ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా నిర్మాణంలో ఒక భారీ పాన్‌-ఇండియా ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని జీ స్టూడియోస్‌ అధినేత ఉమేష్‌ బన్సాల్‌తో కలిసి ప్రేరణ అరోరా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా, కీర్తన్‌ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ సంస్కృతి మరియు పురాణాల నేపథ్యంలో సాగే ఒక అద్భుతమైన మైథాలజీ యాక్షన్‌ ఎంట్టంల్గ÷నర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమా కోసం మేకర్స్‌ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారు. గ్రాండ్‌ విజువల్స్‌ మరియు హై టెక్నికల్‌ వాల్యూస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్‌ పనులు శరవేగంగా జరుగుతుండగా, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్‌ నెల నుండి రెగ్యులర్‌ షూటింగ్‌ ప్రారంభించాలని చిత్ర బృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ కోసం బాలీవుడ్‌ లేదా టాలీవుడ్‌కు చెందిన ఒక అగ్ర నటిని హీరోయిన్‌గా ఎంపిక చేసే ప్రక్రియలో చిత్ర యూనిట్‌ ఉంది.భక్తి, భావోద్వేగాలు, డ్రామా మరియు హై-వోల్టేజ్‌ యాక్షన్‌ సీక్వెన్స్‌ల కలయికతో ఈ కథ ఉండబోతోందని, ప్రేక్షకులకు ఇది ఒక సరికొత్త దృశ్యకావ్యాన్ని అందిస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సినిమా టైటిల్‌, దర్శకుడు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్‌ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. 'క' సినిమా విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కిరణ్‌ అబ్బవరం, ఈ గ్లోబల్‌ ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్‌ వద్ద తనదైన ముద్ర వేయాలని సిద్ధమవుతున్నారు.






# వారణాసిలో ప్రియాంక పాత్ర

## రాజమౌళి సినిమాలంటే ఇష్టమన్న నిక్‌

**ఎస్‌.ఎస్‌** రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌ బాబు హీరోగా నటిస్తోన్న చిత్రం 'వారణాసి'లో ప్రియాంక చోప్రా.. మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రియాంక ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆమె భర్త నిక్‌ జోనస్‌ మొదటిసారి స్పందించారు. ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్‌ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. తను 14 నెలల నుంచి ఓ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. 'ఆర్‌ఆర్‌ఆర్‌' లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన రాజమౌళి దీన్ని రూపొందిస్తున్నారు. ఆయన నుంచి వస్తోన్న మరో భారీ చిత్రమిది. అద్భుతంగా ఉండనుందని నమ్ముతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిక్‌ భారతీయ చిత్రాల గురించి మాట్లాడారు. తనకు ఇండియన్‌ సినిమాలు అంటే ఎంతో ఇష్టమన్నారు. గొప్ప చిత్రాలు ఉన్నాయని కొనియాడారు. భారతీయ సంగీతమన్నా అభిమానమన్నారు. భారత్‌లో ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఉందని అది తనకు చాలా ఇష్టమన్నారు. ఏదైనా వేడుక జరిగినప్పుడు అందరూ కలిసి సరదాగా ఉంటారని తెలిపారు. 'వారణాసి' విషయానికొస్తే.. ప్రస్తుతం దీని షూటింగ్‌ శరవేగంగా జరుగుతోంది. పృథ్వీరాజ్‌ సుకుమారన్‌ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీ 2027 ఏప్రిల్‌ 7న విడుదల కానుంది.

# కొచ్చాడైయాన్‌ నిర్మాతకు మద్రాస్‌ హైకోర్టు నోటీసులు

## యాడ్‌ బ్యూరోకు రెండున్నర కోట్లు చెల్లించాలని ఆదేశం



చెక్‌ బౌన్స్‌ కేసులో 'కొచ్చడైయాన్‌' సినిమా (తెలుగులో 'విక్రమసింహ') నిర్మాతకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. యాడ్‌ బ్యూరో సంస్థకు నాలుగు వారాల్లో రూ.2.5కోట్లు చెల్లించాలని లేదంటే ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. రజనీకాంత్‌ కథానాయకుడిగా ఆయన కుమార్తె సౌందర్య దర్శకత్వంలో 2014లో వచ్చిన 3డీ మోషన్‌ క్యాప్చర్‌ మూవీ 'కొచ్చడైయాన్‌'. దీపిక పదుకొణె కథానాయిక. ఈ సినిమా నిర్మాణ పనులకు బెంగళూరుకి చెందిన యాడ్‌ బ్యూరో అడ్వర్టైజింగ్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ నుంచి మీడియా వన్‌ గ్లోబల్‌ ఎంటర్‌టైన్‌మెంట్‌ లిమిటెడ్‌ డైరెక్టర్లలో ఒకరైన మురళీమనోహర్‌ రుణం తీసుకున్నారు. తిరిగి చెల్లింపుల్లో భాగంగా 2014లో మురళీమనోహర్‌ యాడ్‌ బ్యూరో సంస్థ మేనేజింగ్‌ డైరెక్టర్‌ అబిర్‌ చంద్‌ నహర్‌కు రూ.5 కోట్ల చెక్‌ ఇచ్చారు. అది బౌన్స్‌ కావడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. మొదట ఈ కేసులో మురళీ మనోహర్‌కు ట్రయిల్‌ కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఆయన మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఇచ్చిన గడువులోపు యాడ్‌ బ్యూరో అడ్వటంల్గ÷జింగ్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌కు రూ.2.5 కోట్లు చెల్లించాలని లేదంటే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆదేశించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.